# లాభాల బంతి

◆ బంతిపూల సాగుపై రైతుల మక్కువ
◆ మార్కెట్‌లోనూ పూలకు మంచి డిమాండ్



గోపాల్‌పేట శివారులో రైతు వెంకటయ్య సాగు చేసిన బంతి



పాల్కెపహాడ్ శివారులో రైతు పిట్టల పరమేశ్ సాగుచేసిన బంతి

గోపాల్‌పేట, అక్టోబర్ 17: పండిచే పూలలో దేశంలోనే బంతి పేరెన్నిక గన్నది. బంతిపూలలో ఆకర్షణీయమైన రంగులు, సైజులు, ఆకారంతోపాటు ఎక్కువ కాలం నిల్వ ఉండే స్వభావం ఉన్నందున బంతి పూల సాగు రైతులను, వ్యాపారులను ఆకర్షిస్తున్నది. పండుగల వేళల్లో, శుభకార్యాల సందర్భాల్లో బంతి పూలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటోంది. మండలంలోని రైతులు బంతిపూల సాగుపై మక్కువ చూపుతున్నారు. తక్కువ నీరు, తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో అధిక లాభాలు వచ్చే బంతిపూల సాగు రైతులకు కాసులు కురిపిస్తున్నది. పండుగల సీజన్‌లో రెండు నెలల ముందుగా బంతిసాగు చేయాలి. బంతి పెరుగుదల, పూల దిగుబడికి ఎక్కువ తారతమ్యాలు లేని వాతావరణం అనుకూలం. జూలై మొదటి వారం నుంచి ఫిబ్రవరి మొదటివారం వరకు నాటితే అక్టోబర్ నుంచి ఏప్రిల్ వరకు మార్కెట్ చేసుకోవచ్చు. సెప్టెంబర్‌లో నాటిన పంట నుంచి పూలదిగుబడి బాగా వస్తుంది. బంతిని నీరు త్వరగా ఇంకిపోయే అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు. ఆఫ్రికన్ బంతి విషయానికి వస్తే ఇది ఎత్తుగా పెరిగే ధృడమైన మొక్క. పూలు అనేక రంగుల్లో ఉంటాయి. ఫ్రెంచి బంతి ఇది పొట్టిగా, గుబురుగా పెరుగుతుంది. పూలు పసుపు, నారింజ, ఎరుపు రంగులో ఉంటాయి. ఆఫ్రికన్ బంతికి, ఫ్రెంచి బంతికన్నా ఎక్కువ డిమాండ్ ఉంటుంది. ఇవేకాకుండా భారతీయ మేలు రకాలు పూస, నారింగగైందా, పూసా బసంతిగైందా, ఎండీయూ-1 వంటి రకాలు ఉన్నాయి. ఎకరానికి సరిపడా నారు పెంచడానికి 800-1000 గ్రాముల విత్తనం అవసరం ఉంటుంది. విత్తనాలను ఎత్తైన మడులు తయారు చేసి విత్తాలి. మడులు తయారు చేసే సమయంలో 1 చదరపు మీటరుకి 8-10కిలోల మక్కిన పశువుల ఎరువు వేయాలి. విత్తడానికి మొదలు ఫాలిడాల్ పొడి చల్లితే చీమలు, చెదల నుంచి రక్షణ ఉంటుంది. 5-7 రోజుల్లో విత్తనాలు మొలకెత్తుతాయి. వానకాలం, చలికాలం, ఎండ కాలం బంతిని సాగు చేసుకోవచ్చు. వానకాలం అయితే జూన్ మధ్య కాలంలో విత్తుకొని, జూలై మధ్యకాలంలో నాటుకోవాలి. చలికాలంలో ఆగస్టు మధ్యకాలంలో విత్తుకొని, సెప్టెంబర్ మధ్య కాలంలో నాటుకోవాలి. ఎండాకాలంలో అయితే జనవరి మొదటివారంలో విత్తుకొని, ఫిబ్రవరి మొదటి వారంలో నాటుకోవాలి. నెల వయసు గల 3-4 ఆకులుగల మొక్కలు నాటడానికి అనుకూలం. ఆఫ్రికన్ బంతిని మొక్కమొక్కకు 40 నుంచి 30సెంటి మీటర్ల దూరంలో, ఫ్రెంచ్ బంతిని 20నుంచి 30సెంటిమీటర్ల దూరంలో నాటుకోవాలి.

బంతి సాగుకు దుక్కిలో ఎకరాకు 20టన్నుల మక్కిన పశువుల ఎరువును వేసి కలియ దున్నాలి. దీంతోపాటు 20-40 కిలోల నత్రజని, 80 కిలోల భాస్వరం, 80 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులు వేయాలి. నాటిన నెలరోజులకు 20-40 కిలోల నత్రజని పైపాటుగా వేసి నీళ్లు పెట్టాలి. బంతిపూలను బాగా విచ్చుకున్న తర్వాత కోయాలి. పూలను ఉదయం, సాయంత్రం కోయాలి. కోతకు ముందు నీటి తడి ఇస్తే పూలు కోసిన తర్వాత ఎక్కువ కాలం తాజాగా నిలువ ఉంటాయి. ఎకరాకు 4-5 టన్నుల వరకు పూల దిగుబడి ఉంటుంది. సస్యరక్షణ కోసం మొగ్గతొలిచే పురుగుకు కార్బరిల్ 3గ్రాములు లీటరు నీటిలో, పేనుబంకకు డైమిథోయేట్ లేదా ఫిప్రోనిల్ 2 మిలీ లీటర్లు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. అదేవిధంగా పిండినల్లి, తామర పురుగుకు డైమిథోయేట్, నారుకుళ్లుకు కార్బెండాజిమ్, ఆకుమచ్చకు క్లోరోథాలోనిల్ పిచికారీ చేయాలని వ్యవసాయ అధికారులు సూచించారు.

### పండుగకు పంట చేతికి వచ్చింది



నాకు ఉన్న పొలంలో వరితోపాటు మొదటిసారి అర ఎకరా బంతిసాగు చేశా. సాగు చేసిన బంతిపంట బాగుంది. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమ, తక్కువ నీరు ఖర్చు అవుతుంది. దసరా, దీపావళి పండుగలు వస్తున్న సమయంలో పంట చేతికి వచ్చింది. మార్కెట్‌లో కిలో బంతిపూలు రూ.100 వరకు ధర ఉంటుంది. వనపర్తి, గోపాల్‌పేట మండల కేంద్రం దగ్గరగా ఉండడంతో పూలు అమ్ముకునేందుకు మార్కెట్ సులువుగా ఉంది. పెట్టిన పెట్టు బడి పోనూ మంచి మిగులుబాటు ఉంటుంది.

- పిట్టల పరమేశ్, పాల్కెపహాడ్

## వనపర్తి రాజవంశస్తులను కలిసిన రాష్ట్ర కోఆ పరేటివ్‌డైరెక్టర్ తిరుమల మహేశ్



రాజవంశీయులను శాలువాతో సన్మాస్తున్న రాష్ట్ర కోఆపరేటివ్ డైరెక్టర్ తిరుమల మహేశ్

వనపర్తి, అక్టోబర్ 17: వనపర్తి సంస్థానాదీశులు రాజారామేశ్వరావు మనువడిని రాష్ట్ర కో ఆపరేటివ్ డైరెక్టర్ తిరుమలమహేశ్ మర్యాదపూర్వకంగా రాజరామేశ్వర్ ట్రస్టు కార్యాలయంలో మంగళవారం కలిసి ముందస్తుగా విజయదశమి, బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలమహేశ్ మాట్లాడుతూ.. పట్టణంలో రాజవంశపారంపర్యంగా వస్తున్న సంస్కృతిని నేటి వంశస్తులు కొనసాగించడం అభినందనీయమైనదని కొనియాడారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కేబీ నర్సింహ, మన్మథగౌడ్, గోపాల్‌యాదవ్ పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

గోపాల్‌పేట, అక్టోబర్ 17: అక్రమంగా మద్యం విక్రయదారుల నుంచి పోలీసులు మద్యం పట్టుకొని కేసునమోదు చేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు కథనం మేరకు మండలంలోని నర్సింగాయపల్లికి చెందిన మహేశ్వరి, శ్రీనివాస్ కిరాణం దుకాణాలు, వనపర్తికి చెందిన బాలరాజు హోటల్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా.. మంగళవారం పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరి నుంచి రూ.10,840 విలువైన 27లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని, కేసునమోదు చేసినట్లు తెలిపారు.

## అన్నపూర్ణాదేవీగా అమ్మవారు

వనపర్తి/గోపాల్‌పేట, అక్టోబర్ 17: జిల్లా కేంద్రంలోని ఆలయాలు, మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు రెండోరోజు అన్నపూర్ణాదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. అయ్యప్పస్వామి, బ్రహ్మంగారి, రామాలయం, కన్యాకా పరమేశ్వరి, మున్నూరుకాపు, రామాలయ మండపం వద్ద అన్నపూర్ణాదేవీగా అలంకరించారు. ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ అర్చకుడు రమేశ్‌శర్మ, మేనేజన్ మల్లికార్జున్, ఆలయ కమిటీ అధ్యక్షుడు నాగేశ్, బ్రహ్మంగారి అలయ అర్చకుడు హిమంతు, అధ్యక్షుడు చెన్నయ్య, కార్యదర్శి భాస్కర్ ఉన్నారు. గోపాల్‌పేట మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో మంగళవారం అమ్మవారు అన్నపూర్ణేశ్వరిగా భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. పూజారులు ఘంటామఠం మహేశ్‌స్వామి అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.





జిల్లాకేంద్రంలో, గోపాల్‌పేటలో అన్నపూర్ణేశ్వరిగా దర్శనమిస్తున్న అమ్మవారు



తల్లునూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ తిరుపతిరావు

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

గోపాల్‌పేట, అక్టోబర్ 17: రేవల్లి, ఏదుల మండలంలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మంగళవారం జేసీ తిరుపతిరావు రేవల్లి తాసీల్దార్ లక్ష్మీదేవి, ఏదుల తాసీల్దార్ రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో వాటిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల్లో ఏమైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే త్వరగా చేయించాలని, విద్యుత్, మూత్రశాలలు, తాగునీటి వసతి కల్పించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శంకర్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి. **Cont. 7799955358, 7799955357**

NT-MBNR

**WANTED**

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. **Call +91 9059899575, 9885781835, 9398226899**

NT-MBNR

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం-16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.

NT-310352-All

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

**PLOT FOR SALE**

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**LAND FOR SALE**

★ **C.C. కుంట మండలం, లాల్‌కోట** మరియు **నెల్లికొండి** మధ్యలో నెల్లికొండి శివార్, **100 ft BT Road (Bus Road)** కు ఆనుకొని వున్న భూమి 2 ఎకరముల 18 గుంటల అమ్మకమునకు కలదు. సంప్రదించగలరు. బెటర్ ప్రాపర్టీ ఫర్ ఇన్వెస్ట్మెంట్. లొకేషన్ పంపబడును. ఓనర్ సెల్ : **9440075532.**

NT-MBNR

**CHANGE OF NAME**

**I, Abdul Salim.** S/o **Abdul Rasheed.** R/o H.No: 12-34, Darabeg Gutta, kaverammpeta Jadcherla (M), Mahabubnagar, Dist. (TS).. Here by state that I have changed my name from **Abdul Salim** (Old name) to **Abdul Saleem** (New name)

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794